వైభవంగాన వచండీహోమం

▪ 85జం టలతో చండీహోమం ▪ పాల్గొన్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు దంపతులు

▪ వాసవీకన్యకాపరమేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలు

అచ్చంపేటటౌన్, అక్టోబర్ 22: పట్టణంలోని వాసవీకన్యకా పరమేశ్వరి ఆలయంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని కనకదుర్గాదేవిగా అలంకరించారు. ఉదయం ఉత్సవ మూర్తులకు అభిషేకాలు మొదలుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కుంకుమార్చన అనంతరం నవచండీహోమానికి భారీ ఏర్పాట్లు చేశారు. హోమంలో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, అమలతో పాటు 85 జంటలు పాల్గొన్నాయి. అనంతరం సాయంత్రం సుహాసిని పూజ, కుమారిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి ఉత్తరం వైపున స్థలంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. చిన్నా పెద్ద, మహిళలు ఆడిపాడి సందడి చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బాలరాజు, కోశాధికారి శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవచండీ హోమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ గువ్వల దంపతులు

అమ్రాబాద్‌లో దుర్గామాతను దర్శించుకుంటున్న గువ్వల అమల

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన

లింగాల, అక్టోబర్ 22: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అవుసలికుంటలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద మహిళలు ఆదివారం దుర్గామాత అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మహిళలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అంబట్‌పల్లి, సూరాపూర్, లింగాల తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద దుర్గామాత అమ్మవారు దుర్గాదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద రాత్రికి అల్పాహారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆయా మండపాల వద్ద బతుకమ్మ ఆట పాటలతో నృత్యాలు చేశారు.

బతుకమ్మ వేడుకల్లో గువ్వల అమల

అమ్రాబాద్, అక్టోబర్ 22: అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో దేవీ శరన్నవరాత్రులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని దండోరా కాలనీలోని దండోరా యూత్ ఆధ్వర్యంలో, పదర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద శనివారం రాత్రి జీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ గువ్వల అమల హాజరై లలితాత్రిపుర సుందరీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాద వితరణ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. కమిటీ సభ్యులు ఆమెకు సన్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శారద, అర్చకులు, మహిళలు, భక్తులు, నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భక్త మార్కండేయ శివాయంలో..

అచ్చంపేటరూరల్, అక్టోబర్ 22: పట్టణంలోని భక్త మార్కండేయ శివాలయంలోని దుర్గామాత అమ్మవారికి భక్తులు దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎనిమిదో రోజు అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు దర్శించుకొని హోమాలు చేశారు. మహిళలు కుంకుమార్చన చేశారు. అనంతరం మండపం ఎదుట బతుకమ్మ ఆడారు. అమ్మవారి పూజలో ఆలయ అధ్యక్షుడు వనం పర్వతాలు, అచ్చంపేట బీఆర్ఎస్ టౌన్ మాజీ అధ్యక్షుడు, పద్మశాలీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కిశోర్, నాయకులు ధనరాజ్, రాములు, వేణు, నారాయణ, నర్సింహ, జగదీశ్వర్, నాగరాజు, రమేశ్, పరమేశ్, నవీన్ పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని సింగారంలో ఏర్పాటు చేసిన రెండు మండపాల వద్ద యువకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నవచండీ హోమంలో పాల్గొన్న జంటలు

భక్తమార్కండేయ శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

లింగాలలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

చంద్రయాన్-3లో నల్లమల వాసి ఉండడం అదృష్టం

▪ ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజు

▪ లగిశెట్టి రవిని సన్మానించిన ప్రభుత్వ విప్ గువ్వల

అచ్చంపేటటౌన్, అక్టోబర్ 22: చంద్రయాన్-3లో నైపుణ్యంవంతులుగా నల్లమల వాసి ఉండడం మన అదృష్టంగా భావిస్తున్నామని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విప్ గువ్వల మాట్లాడారు. చంద్రయాన్-3 విజయవంతం కావడంతో దేశం మొత్తం హర్షం వ్యక్తం చేసిందని, చంద్రయాన్-3 విజయంలో బల్మూరు మండలంలోని తుమ్మన్‌పేటకు చెందిన లగిశెట్టి రవి ఉండడం అదృష్టమన్నారు. ఈ విధంగా అచ్చంపేట నియోజకవర్గంలో మారుమూల నల్లమల ప్రాంతంలో ఎంతో మేధాశక్తి ఉన్నవాళ్లను బయటికి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం లగిశెట్టి రవి మాట్లాడుతూ.. చంద్రయాన్-3 ల్యాండర్ చంద్రుడిపై ల్యాండ్ అయిన రోజు ప్రభుత్వ విప్ నాకు ఫోన్ కాల్ చేసి మాట్లాడడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మున్సిపల్ చైర్మన్ నర్సింహాగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసీరాంనాయక్, బీఆర్ఎస్ నాయకులు రమేశ్, విష్ణుమూర్తి, రాజేశ్వర్‌రెడ్డి, శంకరయ్య, నర్సింహులు కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వంగూరు, అక్టోబర్ 22: మండలంలోని ఉమ్మాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల అబ్దుల్ మైబెల్లి(54) శనివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. విప్ వెంట సర్పంచ్ అంజి, కేటీఆర్ సేవా సమితీ జిల్లా అధ్యక్షుడు సురేందర్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

వంశీకృష్ణ వ్యవహార శైలి నచ్చకనే..

▪ బీఆర్ఎస్‌లో చేరిన 80మంది కార్యకర్తలు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 22: నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ వ్యవహార శైలి నచ్చక మండలంలోని నడింపల్లి వడ్డెర సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు 80మంది ఆదివారం ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విప్ గువ్వల వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని పార్టీలో చేరిన కార్యకర్తలు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బీరం ప్రతాప్‌రెడ్డి, అజయ్ కుమార్, రవిగౌడ్, కాంతారెడ్డి, వినోద్, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

క్రీడలు ఆరోగ్యానికి మంచిది

బల్మూరు, అక్టోబర్ 22: క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మంచిదని పీజేఆర్ గ్రూపు అధినేత, బీఆర్ఎస్ నాయకులు పండుగ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. అదివారం మండలంలోని గోదల్‌లో పీజేఆర్ గ్రూపు ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. సాయంత్రం బతుకమ్మ పోటీలు నిర్వహించారు. దసరా పండుగ సందర్భంగా పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే జట్లు సోదరాభావంతో క్రీడలు ఆడాలని సూచించారు. క్రీడలను అడడంతో మనస్సు ప్రశాంతంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు రాజేశ్వర్‌రెడ్డి, ముస్తాక్, నాగార్జున, సోమలింగం, ఎర్రయ్య, బంగారి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ఆయుధపూజ

అచ్చంపేట, అక్టోబర్ 22: పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆదివారం విద్యుత్ అధికారులు, ఉద్యోగులు ఆయుధ పూజ నిర్వహించారు. విజయదశమి పండుగను పురస్కరించుకొని సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద లక్ష్మీదేవి చిత్రపటాన్ని ఉంచి పూజలు చేశారు. రైతులు, వినియోగదారులకు నాణ్యమైన 24గంటల విద్యుత్‌ను అందిస్తున్నామని ట్రాన్స్‌కో ఏఈ ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో సబ్‌ఇంజినీర్ మహేశ్, సూర్య, లాలయ్య, వెంకటరెడ్డి, లైన్‌మెన్ నిరంజన్, శ్రీధర్, వెంకటస్వామి, స్వామి, రవి, రఘుపతి, శంకర్, ఆపరేటర్లు వెంకట్రాం, శేఖర్, వెంకట్‌రెడ్డి, దేవేందర్, శివ, కాంట్రాక్టర్ మురళి, విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్‌లో పూజ చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

అభిమాని రాసిన పాట విడుదల

అచ్చంపేటటౌన్, అక్టోబర్ 22: రేలారే ప్రసాద్ తనపై అభిమానంతో కొత్త పాటను చిత్రీకరించారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. రేలారే ప్రసాద్ తన మీద ప్రేమతో కొత్త పాటను రాసి చిత్రీకరించారని తెలిపారు. ఆయన చేతుల మీదుగా ఆ పాటు రిలీజ్ చేశారు. అనంతరం రేలారే ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

మద్యం పట్టివేత

అచ్చంపేటటౌన్, అక్టోబర్ 22: మండలంలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం సిబ్బంది ఆధ్వర్యంలో దాడులు నిర్వహించినట్లు అచ్చంపేట సీఐ కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివారం అచ్చంపేట, గోపాల్‌నగర్‌తండా శివారులో దాడులు నిర్వహించారని తెలిపారు. దాడుల నేపథ్యంలో 4కాటన్‌ల బీర్ సీసాలు సీజ్ చేసి అచ్చంపేట పట్టణానికి చెందిన యాదగిరి, గోపాల్‌నగర్‌తండాకు చెందిన శ్రీను వ్యక్తులపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. దాడుల్లో ఎస్సై బాలరాజు, సతీశ్‌కుమార్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 22: పట్టణంలోని శ్రీ రాంనగర్ కాలనీలో ఆదివారం ఐద్వా ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ ఉత్స వాలు నిర్వహించినట్లు జిల్లా అధ్యక్షురాలు ఆర్యకంటి నిర్మల తెలిపారు. మహిళలందరూ బతుకమ్మలను వేస్తు ఆడపిల్లలను పుట్టనిద్దాం, బతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే నినాదంతో బతుకమ్మ ఆడినట్లు పేర్కొరు.

బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

▪ ఎంపీటీసీ గోపిడి శ్రీనివాస్‌రెడ్డి

చారకొండ, అక్టోబర్ 22: బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని చంద్రాయన్‌పల్లి ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని డ్రామాలు చేసినా వారిని ప్రజలు నమ్మే పరిస్థితులో లేరని చెప్పారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మళ్లీ ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలు అన్నివర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు.